శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## విధ్వంసాలకు పాల్పడుతున్న వైసీపీ



**నెల్లూరు ఆగస్టు 27, ప్రభాతవార్త-వైద్యం** దేశంలో ఏ పార్టీ చేయని విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధ్వంసాలకు పాల్పడుతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర ధ్వజమెత్తారు. నగరంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన నియోజకవర్గ అనుబంధ సంఘాల సమావేశంలో బీద.ంవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడ్ని తిరగనివ్వకుండా చెయ్యాలని వైసీపీ రౌడీలు అల్లర్లు సృష్టించడమే కాకుండా, భౌతిక దాడులకు కూడా పాల్పడేందుకు సిద్ధమయ్యారని విమర్శించాడు. వాలంటీర్లకు సమానంగా మనకు వ్యవస్థ ఉందని, దొంగ ఓట్లను నివారించేందుకు కృషి చెయ్యాలన్నారు. నగరంలో మహిళా విభాగం పటిష్టంగా ఉందని, అన్ని అనుబంధ సంఘాలు పటిష్టం చేసుకోవాలన్నారు. అబ్దుల్‌అజీజ్, కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు మాట్లాడుతూ టీడీపీకి ఎంతో ఘన చరిత్ర ఉందని, దాని విధి విధానాలను ప్రజలకు వివరించే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రం, జిల్లాలోనే నెల్లూరు నగరం సభ్యత్వ నమోదులో ఐదో స్థానంలో ఉందన్నారు. అదే తరహాలో కష్టపడి పని చెయ్యాలన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో దొంగ ఓట్లతో వైసీపీ గెలిచిందని ఆరోపించారు. ఒక్కో వార్డులో 40 నుంచి 50 శాతం ఓట్లు దొంగ ఓట్లున్నాయని వారు వెల్లడించారు. అనుబంధ సంఘాలు కష్టపడి పని చేస్తేనే మన పార్టీ అధికారంలోకి వస్తుందని, తద్వారా రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న అరాచకాలు, దుర్మార్గాలు, రౌడీయిజాన్ని అంతమొందిచగలమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర పార్టీ కార్యదర్శి జెన్ని.రమణయ్య, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తడకపల్లి.సుధారాణి, కప్పిర.శ్రీనివాసులు, కాకర్ల.తిరుమలనాయుడు, ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్, పిట్టి.సత్యనాగేశ్వరరావు, ఖాదర్ బాషా, నారా.శ్రీనివాసులు, కమ్మ.కళ్యాణి, మామిడాల.మధు, కువ్వారపు.బాలాజీ, జహీర్, జలదంకి. సుధాకర్, సాభిర్‌ఖాన్, మొయినుద్దీన్, రసూల్, శ్రీదేవి,సుశీలమ్మ అన్ని అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ముందర పొట్టెమ్మ, గంగమ్మ తల్లులకు ఘనంగా రుద్రాభిషేకం



**కావలి రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం గ్రామ సమీపాన వెలసియున్న శ్రీ ముందర పొట్టెమ్మ, గంగమ్మ తల్లుల కుంభాభిషేక మహోత్సవ తిరునాళ్ల మూడో రోజు శనివారం ప్రత్యేక పూజలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లకు విశేష మహాన్యాస రుద్రాభిషేకం, మహప్రత్యంగిరా హోమం (బస్తా ఎండు మిరపకాయలతో), వారాహి సమేత రాజశ్యామల హోమం, దశ మహా విద్యాహోమం, రుద్ర హోమాలు నిర్వహించారు.అమ్మవార్లను దర్శించుకునేందుకు దూర ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అమ్మవార్ల మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన ప్రముఖులను ఆలయ కమిటీ బాధ్యులు, తుమ్మలపెంట, అన్నగారిపాళెం గ్రామ పెద్దలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. తిరునాళ్ళకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ బాధ్యులు అన్ని వసతులు కల్పించారు. అమ్మవార్ల తిరునాళ్ళ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో సాయంత్రం కావలి రూరల్ మండలం పెదరాముడిపాళెం గ్రామస్తులచే కోలాటం, రాత్రి భజన కార్యక్రమాలు భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం సత్యహరిశ్చంద్ర పూర్తి నాటకాన్ని ప్రదర్శించారు. పద్మశ్రీ అవార్డు గ్రహిత వై.గోపాలరావును దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. తుమ్మలపెంట, అన్నగారిపాళెం గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## హెలిప్యాడ్ స్థల పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ



**కోవూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త :** జిల్లాలో సెప్టెంబర్ నెలలో జరగనున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు సంబంధించి కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో హెలిప్యాడ్ నిర్మాణానికి శనివారం జిల్లా ఎస్పీ విజయరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించి పోలీస్ అధికారులకు పలుసూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హిమవతి, చౌడేశ్వరి, రూరల్ డీఎస్పీ హరినాథ్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కోటారెడ్డి, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో 251 వాలంటీర్ల పోస్టుల భర్తీకి చర్యలు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త** జిల్లాలోని నెల్లూరు నగరపాలకసంస్థ, మునిసిపాలిటీలలో ఖాళీగా వున్న 251 వాలంటీర్ల పోస్టులను భర్తీచేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు నగరపాలకసంస్థకు సంబంధించి 218, ఆత్మకూరు మునిసిపాలిటీలో 8, కందుకూరు మునిసిపాలిటీలో 19, కావలి మునిసిపాలిటీలో 6 వాలంటీర్ పోస్టులను ఇందులో భాగంగా భర్తీ చేయనున్నామన్నారు. వీటితోపాటు నోటిఫికేషన్ విడుదలయ్యే రోజుకు ఖాళీ అయ్యే వాలంటీర్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్న డిపిఓ ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ సెప్టెంబర్ 1న ఆయా కమీషనర్లు విడుదల చేస్తారని.. దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 1 నుండి 3 వరకు, దరఖాస్తుల పరిశీలన 5, 6 తేదీలలో, ఇంటర్వ్యూలు 7,8, 9 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్న ధనలక్ష్మి ఎంపికైన వారికి సెప్టెంబర్ 12న సమాచారం అందజేయడం జరుగుతుందన్నారు. 01.01.2022 నాటికి 18 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారు ఈ వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులుగా పేర్కొన్న ఆమె ఆసక్తి అర్హత కలిగినవారు నిర్దేశించిన వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో కుంకుమార్చన



**వింజమూరు, ఆగస్ట్27, ప్రభాతవార్త:** వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసపు ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు తిరుమలాచారి, కుమారాచారిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధికసంఖ్యలో మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చనలో పాల్గొని లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రావణమాసం అతి పవిత్రమైనదని, ఈ మాసంలో లక్ష్మీదేవిని పూజిస్తే సకల శుభాలు కలిగి దీర్ఘ సుమంగళిగా ఉంటారని అందుచేత లక్ష్మీదేవికి ప్రీతికరమైన శ్రావణమాస పూజలు నిర్వహించారన్నారు. ఈకార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త కాసా రవీంద్రారెడ్డి పర్యవేక్షించారు.

## గోనె సంచిలో మహిళ మృతదేహం



**వెంకటాచలం ఆగస్టు 27 ప్రభాతవార్త** గుర్తు తెలియని మహిళలో గోనె సంచిలో పెట్టి కనుపూరు చెరువు సమీపంలో జా తీయ రహదార ప్రక్కన చెట్లు పోదల్లో ఉ న్న మృత దేహన్ని స్దానికులు గుర్తించి వెం కటాచలం పోలీసులకు సమాచరం ఇచ్చా రు.వెంకటాచలం పోలీసులు మృత దేహన్ని పరిశీలించగా సూమారు 55 వయస్సు కల్గిన మృత దేహం నాలుగు రోజు క్రిందట మృతి చెందినట్లు గుర్తించారు.మహిళను హత్య చేసి గోనె సంచిలో ఉంచి ఇక్కడ పడవేసినట్లు అనూమానం వస్తుంది.మృత దేహనం గుర్తు పట్టలేని విదంగా దుర్వాసన వెదజల్లుతుంది.మృత దేహన్ని పోలీసులు పోస్టుమాస్టర్ నిమిత్తం నెల్లూరు ప్రభుత్వసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సెప్టెంబర్‌లో సంగం,నెల్లూరు బ్యారేజిలు ప్రారంభం



**సంగం ఆగష్టు 27 ప్రభాతవార్త** సంగం,నెల్లూరు రెండు బ్యారేజి సెప్టెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంబిస్తారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి,జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు, జాయింట్ కలెక్టర్ కూర్మనాద్, జిల్లా ఎస్‌పి విజయరావుతో కలిసి ఆయన సంగం బ్యారేజిని సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రెండు ప్రాజక్టులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఒకే జిల్లాలో రెండు బ్యారేజిలు ప్రారంభించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు.దివంగత మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జ్ఞాపకాలు ఈప్రాంతంలో పదిలంగా ఉండాలనే లక్ష్యంతో సంగం బ్యారేజికి మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజిగా ముఖ్యమంత్రి నామకరణం చేసినట్లు ఆయన వెల్లడించారు. పెన్నా డెల్టా ఆధునీకరణలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్దాపన చేసిన ఈరెండు బ్యారేజిలు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించడం రైతుల అదృష్టమని అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా మొదలు పెట్టిన అన్ని ప్రాజక్టులు పూర్తి చేయాలనే సంకల్పంతో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాజక్టుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు మంత్రులు చెప్పారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ నారాయణరెడ్డి, ఎఎస్‌పిలు చౌడేశ్వరీ, హిమవతి, తెలుగుగంగ ప్రాజక్టు చీఫ్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి,సోమశిల ఎస్‌ఐ వెంకరమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్‌ఇ కృష్ణమోహన్, ఆర్‌డిఒ మలోల,ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు జిల్లా స్ధాయి అధికారులు,మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి,కంఠాబత్తిన రఘునాదరెడ్డి,కోటు రమణారెడ్డి,ఆనం ప్రసాద్‌రెడ్డి,కర్నాటి రవీంద్రరెడ్డి ,పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, కాకుమధుసూదన్‌యాదవ్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# వాడిగా వేడిగా జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం

-గిద్దలూరు ఉపసర్పంచ్ మరణంపై ఆనం ఆవేదన
-అధికారుల వేధింపులే కారణమంటూ ఆరోపణ
-వావిలేటిపాడు లెవలింగ్ పనుల జాప్యంపై ఆగ్రహం
-చుక్కలభూముల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి
-ప్రోటోకాల్ ఉల్లంఘనపై అసంతృప్తి





**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త** సైదాపురం మండలం గిద్దలూరు పంచాయితీ ఉపసర్పంచ్ మరణంపై ఆవేదన...అధికారుల వేధింపులే ఆయన మరణానికి కారణమంటూ ఆరోపణ.. .ఇందులో జిల్లాస్థాయి అధికారి పాత్ర వుందంటూ సంచలన విమర్శ...జగనన్న లేఔట్లకు సంబంధించి నెల్లూరురూరల్ మండలం వావిలేటిపాడు లేఔట్ లెవలింగ్ పనుల జాప్యంపై ఆగ్రహం...త్వరితగతిన చేయకుంటే గాంధీగిరిలో నిరసన చేస్తానంటూ హెచ్చరిక...చుక్కల భూముల సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలంటూ వినతి.. ప్రోటో కాల్ ఉల్లంఘనపై అసంతృప్తి...ఇవీ శనివారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయంలో జరిగిన జిల్లా అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో చోటుచేసుకున్న అంశాలు. జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి-రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వరుసగా నాడు-నేడు, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణం. ఇరిగేషన్, డ్వామా, వైద్యఆరోగ్యశాఖ, గ్రామీణ నీటిసరఫరా, రెవెన్యూ, డిఆర్‌డిఏలకు సంబంధించి చర్చించారు. గృహనిర్మాణానికి సంబంధించి జరిగిన చర్చలో పాల్గొన్న నెల్లూరురూరల్ ఎమ్మెల్యే వావిలేటిపాడులోని జగనన్న లేఔట్‌లో లెవలింగ్ పనులు జరక్కపోవడంపై తీవ్రస్దాయిలో అభ్యంతరం చెప్పగా..వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం మండలం గిద్దలూరు గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ మరణంపై ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి సంచలనం కలిగించే వాఖ్యలు చేయడం గమనార్హం.

**లెవలింగ్ పనులు చేయకుంటే గాంధీగిరిలో నిరసన**

మూడువేల కుటుంబాలకు సంబంధించిన వావిలేటిపాడు లేఔట్ లెవలింగ్ పనులలో తీవ్రమైన జాప్యం జరుగుతోందని సమావేశంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. 1, 2,13 డివిజన్లకు చెందిన మూడు వేల మందికి సంబంధించిన లేఔట్ నివాసయోగ్యంగా లేదన్న ఆయన చిన్నపాటి వర్షానికే చెరువులా తయారవుతోందన్నారు. ఈ ప్రాంతంలో లెవలింగ్ చేయాల్సివుండగా సంవత్సరాలుగా ఆ పని చేయడం లేదని. ఇందుకోసం గత ఏడాది జూన్ 6న రూ. 7 కోట్లు మంజూరయినా పనులు మొదలుపెట్టకపోవడం ఏమిటన్నారు. సదరు పనికి పలుమార్లు టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రావడం లేదని కార్పోరేషన్ ఇంజనీర్ సమాధానం చెప్పగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జోక్యం చేసుకొని మరోమారు టెండర్ పిలిచి లెవలింగ్ పనులు పూర్తిచేయాలన్నారు. సంవత్సరాలుగా ప్రతి సమావేశంలో ఈ విషయం లేవనెత్తుతున్నానన్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి త్వరితగతిన లెవలింగ్ పనులు మొదలుపెట్టకుంటే గాంధీగిరిలో నిరసన చేపడ్తానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారన్న ఆయన మంత్రులిచ్చిన హామీపై నమ్మకం వుందని..15 రోజుల్లో పనులు మొదలుకాకుంటే నిరసన బాట పడ్తానన్నారు. ఇక పొట్టేపాలెం వాసులకు సమీపంలో ఇండ్లస్థలాలు కేటాయించాలన్న ఆయన నెల్లూరులోని టీబీహాస్పిటల్ ఆవరణంలో 30సెంట్లు ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి కేటాయించాలన్నారు. ఎంపీల నుండి తాను నిధులు తీసుకొద్దామన్న ఆయన మన హయాంలోనే అధునాతున ప్లెస్‌క్లబ్‌ను నిర్మిద్దామన్నారు.

**గిద్దలూరు ఉపసర్పంచ్ మృతిపై ఆవేదన**

సమావేశంలో పాల్గొన్న వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తన నియోజకవర్గంలోని సైదాపురం మండలం గిద్దలూరు పంచాయితీ ఉపసర్పంచ్ కె.వెంకటరమణారెడ్డి మృతిపై ఆవేదనతో సుదీర్ఘంగా మాట్లాడారు. వైసీపీకే చెందిన వెంకటరమణారెడ్డి జెడ్పీటీసీ సభ్యుడిగా, రెండుసార్లు సర్పంచ్‌గా పనిచేశారని ప్రస్తుతం ఉపసర్పంచ్‌గా పనిచేస్తూ అధికారుల వేధింపులతో మనస్దాపానికి గురై మరణించాడన్నారు. స్వంత స్థలాన్ని ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అందజేసిన ఆయన మిగిలిన స్దలంలో ఇల్లు కట్టుకుంటుంటే అధికారులు మండల స్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులు ప్రతి రోజూ వేధించారన్నారు. స్పందనలో అర్జీ ఇచ్చారంటూ..మానవహక్కుల కమిటీకి చెందినవారు ఫోన్ చేశారంటూ అడుగడుగునా ఇల్లు నిర్మించుకోనీయకుండా వెంకటరమణారెడ్డిని అడ్డుకున్నారన్న ఎమ్మెల్యే గుండెపోటుకు గురై రెండుసార్లు స్టంట్‌వేసుకొన్న ఆయన ఆ వేధింపులకు తట్టుకోలేక మానసిక వేదనకి గురై మరణించాడన్నారు. ఆ స్థలం ఆయనదేనని అక్కడి రెవెన్యూ అధికారులు..పోలీసులు స్పష్టం చేసినా కలెక్టరేట్ నుండి ఫోన్లు చేసి ఓ జిల్లా అధికారి వెంకటరమణారెడ్డిని ఇబ్బంది పెట్టారన్న దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని..కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. లేదంటే వేధింపుల కు గురిచేసిన అధికారులపై ప్రైవేట్‌కేసు వేస్తామని పేర్కొన్న ఆనం రామనారాయణరెడ్డి వేధింపులకు గురిచేసిన అధికారుల పేర్లతో సహా ఇన్‌చార్జ్ మంత్రి అంబటి రాంబాబుకు అందజేశారు. ఇందుకు స్పందించిన మంత్రి వెంకటరమణారెడ్డి మృతిపై కలెక్టర్ సమగ్రంగా విచారణ జరిపిస్తారనడం గమనార్హం.

**ప్రోటోకాల్ ఉల్లంఘనపై అసంతృప్తి**

ఇక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మాదవ్, వెంకటగిరి ఎమ్మెల్యే మాదవ్‌లు ప్రోటోకాల్ ఉల్లంఘనపై సభలో ప్రస్తావించారు. ఎమ్మెల్సీ అయిన తనకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని..ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని ఎమ్మెల్సీ ఆరోపించగా...ఆగస్టు 15న జిల్లాస్థాయిలో నెల్లూరులో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో సాక్షాత్తూ జిల్లాపరిషత్ చైర్‌పర్సన్‌కు అవమానం జరిగిందని ఆనం రామానారాయణరెడ్డి పేర్కొన్నారు.

**చుక్కలభూముల సమస్య పరిష్కరించాలంటూ వినతి**

ఇక జిల్లాలో ప్రధానంగా వున్న చుక్కలభూముల సమస్య పరిష్కరించాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితోపాటు సభ్యులు అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఈ అంశంపై మాట్లాడుతుండగా కాకాణి జోక్యం చేసుకుంటూ జాయింట్ కలెక్టర్ చెప్పిన లెక్కన ప్రకారం చుక్కల భూములకు సంబంధించి 140009 సమస్యలుంటే అందులో కొన్ని ఫైళ్ళు మాత్రమే జిల్లాస్థాయికి రావడం వాటిలో 30 మాత్రమే పరిష్కరించబడడం. 1326 రిజక్ట్ కావడం ఏమిటన్నారు. మండలాల నుండి తహసీల్దార్లు మొక్కుబడిగా కలెక్టరేట్‌కు ఆ ఫైళ్ళు పంపుతున్నారా..అంటూ ప్రశ్నించిన ఆయన చుక్కలభూములకు సంబందించి ప్రజలు తీవ్ర అసంతృప్తిగా వున్న నేపథ్యంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి జిల్లాలో చుక్కలభూముల సమస్యలను పరిష్కరించాలన్నారు.


**సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి**
**ఇన్‌చార్జ్ మంత్రి అంబటి రాంబాబు**

ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అధికారు లు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జి ల్లాను అభివృద్ధిపథంలో నిలపాలన్నారు. రాష్ట్రంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు అమలవు తున్నా యన్న ఆయన వాటి ఫలాలు ప్రజలకు చేర్చాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. అర్హత వుండి సాంకేతిక కారణాల వల్ల ఆయా సంక్షేమ పథకాలు అందకపోతే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎక్కడ పొరపాటు జరిగిందో తెలుసుకొని వారికి ఆయా సంక్షేమ పథకాలు అంద జేయడం జరుగుతోందన్నారు. ప్రజల సమస్యలు తీర్చేందుకు ప్రతి శాసన సభ్యునికి రూ. 2 కోటఌ, ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షలు కేటాయించ డం జరిగిందన్న అంబటి రాంబాబు ఈ నిధులకు ప్రజలకు మెరుగైన సేవలందించాల్సివుందన్నారు. అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దన్న ఆయన ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపో వాలన్నారు. ఇన్‌చార్జ్ మంత్రిగా తనకు ఇది జిల్లాలో మొట్టమొదటి జిల్లా అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంగా పేర్కొన్న ఆయన మొదటి సమావేశం నిర్వహించడం కాస్త ఆలస్యమైందన్నారు. జిల్లా అభి వృద్ధిపై చర్చించేందుకు..సమస్యలను తెలుసుకొనేందుకు జిల్లా సమీక్షా కమిటీ సమావేశం చక్కని వేదికగా పేర్కొన్న అంబటి రాంబాబు ఇకనుండి ప్రతి 3 నెలలకు ఒకసారి జరుపుకుందామన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని..తీసుకున్న చర్యలను నివేదికల రూపంలో వారికి అందజేయడం చేయాలన్నారు. జిల్లాలోని నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సెప్టెంబర్ మొదటివారంలో ప్రారంభిస్తారన్న ఇన్‌చార్జ్ మంత్రి దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన రెండు బ్యారేజ్‌లను ఆయన తనయుడు ప్రారంభించడం జరుగుతోందన్నారు.

**చేయదగ్గ పనులు చేసెయ్యండి...**
**మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి**

సమావేశంలో పాల్గొన్న జిల్లా మంత్రి-రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు-ప్రజలు తీసుకొచ్చే పనులలో చేయదగ్గ పనులను అధికారులు తక్షణమే చెయ్యాలన్నారు.ఇక జిల్లా అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్న కాకాణి పరిష్కరించలేని సమస్యలను ఏ కారణం చేత పరిష్కరించలేకపోతున్నామో..వారికి తెలియజేయాలన్నారు. సమావేశాలు మొక్కుబడిగా కాక ఫలప్రదమయ్యేలా చూడాలన్నారు. కాగా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి (వెంకటగిరి), మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (ఉదయగిరి), మేకపాటి విక్రమ్‌రెడ్డి (ఆత్మకూరు), కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరురూరల్), మానుగుంట మహీధర్‌రెడ్డి (కందుకూరు)లు సమావేశంలో చర్చించిన ఎజెండాల విషయంలో తమ తమ నియోజకవర్గాలలోని సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. కాగా ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగర కమీషనర్ దామలచెరువు హరిత, డిఆర్వో వెంకటనారాయణమ్మ, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, కందుకూరు ఆర్‌డిఓ సుబ్బారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరిచలపతి, విజయాడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తోపాటు అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అరెస్ట్ చేసి న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం



**కావలి, ఆగస్టు 27 ప్రభాతవార్త** దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన వారిని అరెస్ట్ చేసి కుటుంబానికి న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టడం జరుగుతుందని అఖిలపక్ష పార్టీల నేతలు హెచ్చరికలు చేశారు. శనివారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు జ్యోతిబాబురావు, ఏగూరి చంద్రశేఖర్, మొగిలి కల్లయ్య, సిపిఐ నేత పి.బోస్, సిపియం నేత పెంచలయ్య, సిపిఐయంయల్ న్యూడెమోక్రసి నేత కరవది భాస్కర్, ఎమ్మార్పీఎస్ నేతలు గోచిపాతల వెంకటేశ్వర్లు, చేవూరు కిరణ్, జనసేన పార్టీ నేతలు పొబ్బా సాయి, నాగార్జున తదితర నేతలు పాల్గొని మాట్లాడారు.ముసునూరు గ్రామ దళితుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేది సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుంటే నేటికీ వైసిపి నేతల్ని అరెస్ట్ చేయకపోవడం దారుణమన్నారు. మూడు సంవత్సరాలుగా చేపలు పట్టుకోనీ య కుండా ఈ నేతలు బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. దీంతో కరుణాకర్ అప్పుల పాలయ్యాడన్నారు. మం దాటి చెరువులో చేపలు అమ్ముకోనీయకుండా తెల్లకా గితంపై సంతకాలు చేయించుకున్నారన్నారు. ఈ చెరువులోని చేపల్నిదౌర్జన్యంగా వైసిపి నేతలు అమ్ముకు న్నారన్నారు. కరుణాకర్ ఆత్మహత్య లేఖ ఫేక్ అని ప్రచారం చేస్తున్నారన్నారు. వెంటనే అరెస్ట్ చేసి కరుణాకర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బుచ్చి సిఐ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి

**బుచ్చి ఆగష్టు 27 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం సర్కిల్ ఇనెస్పెక్టర్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పి విజయరావు సందర్శించారు. సంగంలో మంత్రుల పర్యటన ముగించికొని తిరిగి వెళుతు సాధారణ తనీఖిలలో భాగంగా సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించినట్లు ఆయన తెలిపారు. సిఎం పర్యటనకు హెలిపాడ్‌తోపాటు పూర్తి స్దాయిలో భద్రత ఏర్పాట్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట అడిషనల్ ఎస్పి హిమతి, చౌడేశ్వరీ, డిఎస్పి హరినాద్‌రెడ్డి, సిఐ కోటేశ్వరరావు,ఎస్ఐ వీరప్రతాప్ తదితరులున్నారు.

## మున్సిపల్ వాటర్ టాంకర్ ఢీకొనడంతో వ్యక్తి మృతి

**కావలి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** కావలి సమీపంలోని బుడమగుంట వద్ద మోటార్‌బైక్‌ను మున్సిపల్ వాటర్ టాంకర్ ఢీకొట్టిన సంఘటనలో శనివారం కావలి వెంగళరావునగర్‌కు చెందిన మద్దెల శ్రీనివాసులు (34) అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు జలదంకిలో పేయింట్ దుకాణంలో పనిచేస్తున్నాడు. మున్సిపల్ వాటర్ టాంకర్ డ్రైవర్ పరారులో వున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కరుణాకర్ ఇద్దరు పిల్లలకు లక్ష ఇచ్చిన విష్ణువర్ధన్‌రెడ్డి



**కావలి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** ముసునూరు దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ మృతి చెందడంతో ఆయన ఇద్దరి కుమార్తెలకు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి లక్ష రూపాయలు శనివారం అందజేశారు. విష్ణువర్ధన్‌రెడ్డి ఆయన అనుచరులు గోసాల గోపాల్‌రెడ్డి, పాలవల్లి పద్మనాభరెడ్డి, అనుమాలశెట్టి శివకుమార్, దద్దాల ప్రభాకర్‌గౌడ్, సిపిఐయంయల్ నేత కరవది భాస్కర్,కోటా శ్రీనివాసులురెడ్డి,కె.గోపీకృష్ణ, బాలకృష్ణారెడ్డి, దుగ్గిరాల జార్జి, అడపాల నిఖిల్, అప్పల కళ్యాణచక్రవర్తి, పంగా వెంగళ్‌రెడ్డి, తిరుమలరెడ్డి, అడపాల బాబు, ఎరట రమేష్‌లు లక్ష రూపాయలు అందజేశారు.

## గంగమిట్టలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**వింజమూరు, ఆగస్ట్27,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని గంగమిట్ట ప్రాంతంలో తెలుగుదేశంపార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగమిట్ట ప్రాంతంలో టిడిపి సీనియర్ నాయకులు దంతులూరి వెంకటేశ్వరరావ్, మండల పార్టీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, సొసైటీ మాజీ ఛైర్మెన్ గొంగటి రఘునాధరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరికొండ శ్రీనివాసులు గంగమిట్ట ప్రాంతంలో పర్యటించి జోరుగా సభ్యత్వాన్ని నమోదు చేయించారు. ఈకార్యక్రమంలో నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 'జక్కం'కు జాతీయస్థాయి స్పాట్‌లైట్ అవార్డు



**వింజమూరు,ఆగస్ట్27,ప్రభాతవార్త:** మండలంలోని చాకలికొండ గ్రామ నివాసి డాక్టర్ జక్కం కృష్ణారెడ్డికి ఆగస్ట్ 25న ఢిల్లీలో ఐటిసి లిమిటెడ్ అందించిన జాతీయస్థాయి స్పాట్‌లైట్ అవార్డును కృష్ణారెడ్డి అందుకున్నారు. దేశవ్యాప్తంగా ఐటిసి లిమిటెడ్ వివిధ రంగాల్లో సేవలందించిన 30మందికి ఈ అవార్డును అందించారు. వారిలో జక్కం కృష్ణారెడ్డి అవుట్‌స్టాండింగ్ హ్యూమన్ ఆఫ్ ఐటిసి 2021-22విభాగంలో ఐటిసి కాకతీయ ఎగ్జిక్యూటివ్ ఛైర్మెన్ శివకుమార్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ సుమన్‌బోస్‌ల నుండి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ జ్యోతిష్య శాస్త్రంలో ఎంఎ పిహెచ్‌డి పూర్తిచేయడంతో గత సంవత్సరం జ్యోతిష్యకిషోర్ అవార్డును అందుకున్నారని , ప్రస్తుతం ఐటిసి కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నఖుల్ ఆనంద్ అధ్యక్షతన స్పాట్‌లైట్ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. శ్రీఅంజనాద్రి పీఠం ద్వారా నెల్లూరు, హైదరాబాద్, ఖాజీపేటలో ప్రతి ఆదివారం ఉచిత ధ్యాన శిక్షణా తరగతులను నిర్వహించి జ్యోతిష్యశాస్త్రం పట్ల అవగాహన కల్పిస్తారన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాల మార్పుకోసం 29 వరకు గడువు

**నెల్లూరు ఆగస్టు 27 ప్రభాతవార్త-విద్య:** విద్యాహక్కు చట్టం అమలులో భాగంగా పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం ఉచిత విద్యనందించే క్రమంలో నమోదు ప్రక్రియ పూర్తయిందని జిల్లా విద్యాశాఖాదికారి పి రమేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబందించిన ఆన్‌లైన్ దా ్వరా నమోదులో లోటుపాట్లను సరిదిద్దుకునేందుకు నేటినుండి ఈనెల 29వ తేది వరకు గడువు యివ్వడం జరిగిందని, పాఠశాలల మార్పు కోసం అవసరమయన అర్హత కలిగిన విద్యార్ధులు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వివాహిత మిస్సింగ్‌పై కేసు నమోదు

**లింగసముద్రం, ఆగష్టు 27, ప్రభాతవార్త :** ఓ వివాహిత కనుబడుట లేదని ఫిర్యాదు మేరకు లింగసముద్రం పీఆర్సీలో కేసు నమోదు చేశారు. మండలంలోని చిన్నపవని గ్రామానికి చెందిన పొట్లూరి లక్ష్మమ్మ-మాల్యాద్రిల కుమార్తె శరణ్యకు 10 సంవత్సరాల క్రితం వివాహం చేశారు. భర్త సదరు మహిళ నెల్లూరు జిల్లా వెంకటగిరిలో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆమె బ్యాంకు పని నిమిత్తం ఈ నెల 25వ తేదీన చిన్నపవని గ్రామం వచ్చింది. పనులు ముగిసిన అనంతరం 26న చిన్నపవని గ్రామంలో కావలి బస్సు ఎకి ్క భర్త దగ్గరకి తల్లిదండ్రులు పంపించారు. అయితే భర్త దగ్గరకు శరణ్య చేరుకోకపోవడంతో లింగసముద్రం స్టేషన్‌లో శరణ్య తల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాహనాలకు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి



**వింజమూరు,ఆగస్ట్27,ప్రభాతవార్త:** వింజమూరులోని వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను వాహనంలో ఉంచుకోవాలని స్థానిక ఎస్ఐ జంపానికుమార్ పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని నాలుగురోడ్ల కూడలిలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ జంపానికుమార్ మాట్లాడుతూ వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు గురైతే తగిన మూల్యం చెలి ్లంచుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా వాహన ధృవపత్రాలను తమవద్దనే ఉంచుకోవాలన్నారు. మైనర్‌లు వాహనాలు నడిపి ప్రమాదానికి గురైతే వాహన యజమాని కూడా బాధ్యుడేనన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్ళేరులో వైద్యశిబిరం



**చేజర్ల,ఆగస్ట్27,ప్రభాతవార్త:** చేజర్ల మండలం పెళ్ళేరులో శనివారం వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ ఎం.ప్రమీలారాజకుమారి పేర్కొన్నారు. గ్రామాల్లో జ్వరాల సీజన్ ప్రారంభమైందని ఆరోగ్య కార్యకర్తలు ఇల్లిల్లు తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అందులో భాగంగా శనివారం గ్రామంలో క్లోరినేషన్ చేయించినట్లు ఆమె తెలిపారు. ఇల్లిల్లు తిరిగి జ్వరపీడితులను గుర్తించి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ వైద్యశిబిరంలో రోగులకు పరిక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశామని డాక్టర్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉందని , జ్వరాలకు ఎవరూ భయపడవద్దన్నారు. ఈకార్యక్రమంలో చేజర్ల పిహెచ్‌సి సిబ్బంది , ఎఎన్ఎం, ఆశకార్యకర్తలు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ ఫౌండేషన్ చేయూత

**అల్లూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని పడమర గోగులపల్లిలో ఆట వెంకయ్య మరణించగా ఆయన అంత్యక్రియలకు వైకుంఠ యాత్ర రథాన్ని ఉచితంగా కెఎస్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కందల రాజారెడ్డి పంపించారు. అలాగే చెలికసంఘం కాలనీలో చెంచమ్మ (80) మరణించగా వారి అంత్య క్రియలకు కెఎస్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కందల రాజారెడ్డి సహకారంతో 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలు కుటుంబ సభ్యులకు ట్రస్ట్ సభ్యులు అందజేశారు.

## కలువాయమ్మ ఆలయంలో అమావస్యపూజలు



**కలువాయి ఆగష్టు 27 ప్రభాతవార్త:** కలువాయి గ్రామశక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ తల్లి దేవస్దానం నందు శనివారం అమావాస్యపూజలను దేవస్దానం వారి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో నిర్వహించారు. ముందుగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం శ్రీ మహాదుర్గ శనిశ్వర మూల మంత్ర హోమాలను నిర్వహించారు. గ్రామ సుభీక్షం కోసం సర్వరోగ నివారణ సర్వదోష నివారణార్ధం ప్రతి మాసం అమావస్యనాడు ఈ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమీటి తెలిపారు. పువ్వాడి మల్లికార్జునరావు ,మాధవి,దంపతులు వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## దళిత ద్రోహులైన దొంగలు సియంను, ఎమ్మెల్యేని విమర్శిసిస్తారా !

**కావలి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** దళిత ద్రోహులైన దొంగలా ముఖ్యమంత్రి జగన్‌ను, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలను విమర్శించే స్థాయి ఎక్కడిదని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎయంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి తనదైన శైలిలో రెచ్చిపోయి మాట్లాడారు. కావలి వైసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మన్నెమాల తనదైన శైలిలో మాట్లాడారు. దుగ్గిరాల కరుణాకర్ మృతి బాధాకరమన్నారు. ఈ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. దుర్మార్గమైన ఆలోచన మేము చేయడం లేదన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విషయం తెలుసుకున్న వెంటనే అధికారులతో మాట్లాడి చట్టం తన పని చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రతి నిత్యం కరుణాకర్ కుటుంబ సభ్యులతో తాను మాట్లాడుతున్నానన్నారు. అప్పుల బాధతో కరుణాకర్ మృతి చెందాడన్నారు. ఎమ్మెల్యే పారదర్శకంగా విచారణ చేయిస్తున్నారన్నారు. దగదర్తి మండలంలో మాలేపాటి సోదరులు అరాచకానికి ఒక మహిళ భర్తను కోల్పోయిందన్నారు. కరుణాకర్ పిల్లల్ని తాము చదివిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు శవ రాజకీయాలు చేయవద్దన్నారు. కరుణాకర్ కుటుంబాన్ని ఈ టిడిపి నేతలు ఏమి ఆదుకున్నారని ఆయన ప్రశ్నించారు. టిడిపి దళిత నేత యం.యస్.రాజు తీరుతెన్నుల్ని, మాటల్ని మన్నెమాల తీవ్రంగా ఖండించారు. ఆ కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత వైసిపిదేనన్నారు. అఖిలపక్ష పార్టీల నేతల వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. మన్నెమాల సుకుమార్‌రెడ్డి ఈ నియోజకవర్గంలో తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలకు శాశ్వితంగా దూరమవుతానన్నారు. చేతనైతే నారా లోకేష్ కావలికి రమ్మనండి చూద్దామంటూ సవాల్ విసిరారు. నారా చంద్రబాబునాయుడు 20 సంవత్సరాల ఆయన పాలనలో జరిగిన విషయాలు మన్నెమాల సమావేశ ముందుంచారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి కామయ్య, మాజీ ఎంపిపి పత్రి మహేశ్వరి, నియోజకవర్గంలోని వైసిపి నేతలు పాల్గొని టిడిపి చర్యల్ని తీవ్రంగా ఖండించారు. టిడిపి నాయకులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారని దుయ్యబట్టారు. దళిత పసి బిడ్డల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరికలు చేశారు. దళితుల అభ్యున్నతికి వైసిపి పెద్దపీట వేసిందన్నారు.

## ముసునూరులో ఇద్దరు ఆత్మహత్య

**కావలి, ఆగస్టు 27 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో ఇద్దరు వ్యక్తులు వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు శనివారం రూరల్ పోలీసులు తెలిపారు. ముసునూరులోని నడింపల్లి రాజా (57) కుటుంబంలోని వివాదాల మూలంగా ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడు. ఆటోనగర్‌లో ఏసిలు,ఫ్రిడ్జ్‌లు రిపేర్లు చేసే గండవరపు శ్రీనివాసులురెడ్డి పురుగు మందు తాగి మృతి చెందాడు.ఈ వ్యక్తి ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చవితి వేడుకలకు ముస్తాబు























## పంచాయతీ కార్యదర్శులకు మినహాయింపులు ఇవ్వాలి



**బిట్రగుంట, ఆగస్టు 27 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని కొన్ని పోలింగ్ స్టేషన్లకు బిఎల్‌వో స్థానాలు ఖాళీ ఆయినందున ఆ స్థానాలలో నియమించిన పంచాయతీ కార్యదర్శులకు విధుల నుంచి తప్పించాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శులుశనివారం తహాశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడివో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కె.ప్రసన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్‌వో పోస్టులు ఖాళీగా వున్న స్థానాలలో పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పజెప్పుతూ మండల తహాశీల్దార్ ఉత్తర్వులు జారీ చేయడం సబబేనని అయితే ఇప్పటికే పంచాయతీలలో కార్యదర్శులు పనిభారంతో తలమునకలైనందున బిఎల్‌వో బాధ్యతలు చేపట్టడం కష్టసాధ్యమన్నారు. గ్రామ సచివాలయాలు, వార్డు వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటైన తర్వాత పంచాయతీ, సచివాలయ కార్యదర్శి గ్రామాలలో కీలక బాధ్యతలు చేపట్టాల్సి వస్తుందని ఇటువంటి తరుణంలో ఈ బాధ్యతలు మేము చేపట్టలేమన్నారు. తమ విజ్ఞప్తిని దృష్టిలో వుంచుకొని ఇచ్చిన ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని వారు కోరారు.

## గంగమ్మగుడిలో చోరి



**వెంకటాచలం ఆగస్టు27 ప్రభాతవార్త:** మండల పరిదిలోని కంటేపల్లి గ్రామంలోని గంగమ్మగుడిలో చోరి జరిగిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది వివరాలు గుర్తు తెలియని వ్యక్తులు గుడిలో తళాలు పగులగోట్టి అందులో ఉన్న తాళిబొట్టు, బంగారం, వెండి వస్తువులను అపహరించుకోని వెళ్లారు. పూజారి పిర్యాదు మేరకు వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పూరిల్లు దగ్దం




**వెంకటాచలం ఆగస్టు 27 ప్రభాతవార్త:** మండల పరిదిలోని నిడిగుంటపాళెం గ్రామంలో పూరిల్లు దగ్దం మైన సంఘటన శనివారం చోటుచేసుకుంది వివరాలు గ్రామంలో పాడిమీద నివాసం ఉండే గోలగమూడి ఏడుకోండలు తమ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వెళ్లేందుకు బయలేదేరినాడు ఇంటిలో దేవుని పటాలకు దీపం వెలిగించి బయలు దేరినాడు. దీపం పూరిల్లుకు అంటుకోని మంటలు వచ్చి ఇల్లు పూర్తిగా దగ్దం అయి కాళీపోయించి మంటలు గమనించి గ్రామస్తులు ఏడుకోండలకు సమాచరం ఇవ్వడంతో తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటిలో ఉన్న బంగారం నగదు, పూర్తిగా కాలిపోయినాయి. 3లక్షలు విలువ చేసే వస్తువులు కాలిపోయినాయి.

## అన్నదానంలో సేవకులు - యూనిఫారంలో ఉండాలి



**వలేటివారిపాలెం ఆగస్టు 27, ప్రభాతవార్త,:** మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం రాష్ట్రంలోనే ప్రసిద్ధిచెందిన దేవాలయాలలో ఒకటి. ఎక్కడా లేనివిధంగా మాలకొండలో వారంలో ఒక్క శనివారమే భక్తులకు దర్శనం ఉంటుంది. పురాతన ప్రాశస్త్యం గల ఆలయం కావడం, శ్రీస్వామి వారిని, అమ్మవారిని చిత్తశుద్దితో నిర్ణీత కాలవ్యవధిలో దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించిన భక్తుల కోరికలు ఫలిస్తాయన్న నమ్మకంతో ప్రతి శనివారం అదిక సంఖ్యలో భక్తులు మాలకొండకు రాకపోకలు చేస్తుంటారు. ఇందులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, వాణిజ్య, వ్యాపార, సినీ రంగ ప్రముఖులుతోపాటు సామాన్యభక్తులు సైతం ప్రతివారం సరాసరని 6వేల మందిదాకా స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఆదర్శంగా అన్నదానం:అటవీప్రాంతమైన మాలకొండలో భోజన వసతి లేదు. దీంతో ఆలయ అధికారులే అనాదిగా ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం గత మూడేళ్ల కిందట పలువిమర్శలుకు గురైంది. ఇటీవల కాలంలో స్దానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సూచనల మేరకు ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు పలుమార్పులు చేశారు. అడిగినవారికి లేదనకుండా శుచిశుభ్రత, నాణ్యతాప్రమాణాలతో ఈ మేరకు ఉదయం 10.30 నుంచి సాయంకాలం 4గం॥ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సుమారు 5వేల మందికి పైగా హాజరవుతున్నారు. దీంతో ఆలయ సిబ్బందికి ఈ కార్యక్రమం కష్టసాద్య మైంది. సేవకులుకు అవకాశం: ఏసీ శ్రీనివాసరావు త్వరితగతిన సకాలంలో వడ్డించెందుకు అనువుగా స్వచ్ఛందసేవకు అవకాశం కల్పించారు. దీంతో రాజకీయాలకతీతంగ సేవాభావంగల సుమారు 40మంది భక్తులు స్వచ్ఛందంగా సొంతఖర్చులతో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఏసీ కె.బి.శ్రీనివాసరావు చెప్తున్నారు. దీంతో ప్రతి 20ని॥లకు ఒక బంతి చొప్పున రోజుకి 14,15 బంతులులో 5వేల మందిదాకా త్వరితగతిన భోజనం చేస్తున్నారు. భక్తులకు ప్రయోజనకరంగా ఉన్నప్పటికిని రాజకీయవిమర్శలొస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు అత్యధికంగా సేవకుల పాత్ర పోషిస్తున్నారు. అధికంగా పాల్గొంటున్నారు. యూనిఫారం ఇవ్వాలి: దేవాలయాల్లో సేవాకార్యక్రమాల్లో రాజకీయాలకతీతంగా సేవాభావం గల వారికి అవకాశం ఇవ్వాలి. వారికి భక్తిభావం ఉట్టిపడే యూనిఫారం దుస్తులు ధరించాలి. అయితే మాలకొండలో సేవకులకు అధికార పార్టీ కార్యకర్త అయితే చాలన్న భావం నెలకొంది. సరదాగా కాసేపు సేవ చేద్దామనే భావన పలువురిలో కనపడుతుంది. పలువురి వేషబాషలు పలు విమర్శలకు తావిస్తోంది. నిజమైనసేవకులుకు ఇబ్బందిగానూ ఉంది. వాస్తవానికి సేవకులు ప్రవేశంతో సకాలంలో అన్నదాన కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది. భక్తులు సంతోషంగా వెళ్తున్నారు. కానీ సేవకులు పట్ల పలు విమర్శలు గుప్పిస్తున్నారు. విమర్శలను సరిచేయాల్సిన అవసరాన్ని పలువురు గుర్తుచేస్తున్నారు. ఎలా ఉండాలంటే .సేవాభావం, భక్తిభావం ఉండాలి. ఆరోగ్యవంతులై ఉండాలి. దైవసన్నిధిలో భక్తిభావం తెలిపే యూనిఫారం ఉండాలి. క్రమశిక్షణ, ఆదర్శంగానూ, మార్గదర్శకంగా ఉండాలి. మొక్కుబడిగా పనిచేసేవారిని, మెహర్బాణీకోసం వచ్చే వారిని నిరోదించాలి. వయోవృద్దులు, అనారోగులుకు వేరే సేవాకార్యక్రమాలు అప్పగించాలి.

## నేడే శాఖవరంలో గడపగడపకు-హాజరుకానున్న ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం ఆగస్టు 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన గడపగడపకు కార్యక్రమాన్ని ఆదివారం శాఖవరంలో నిర్వహించనున్నారు. ఉదయం 8గం॥లకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులంతా పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో సుమంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్దానిక శాసనసభ్యులు ఎం. మహీధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొనునున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వం అందించు పధకాల అమలు తీరుతెన్నులు, పెండింగు సమస్యలు, అధికారులు పనితీరు, సచివాలయ సిబ్బంది విధినిర్వహణ తదితర అంశాలను స్దానిక ఎమ్మెల్యే క్షేత్రస్దాయిలో పరిశీలించి తగు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

## నట్టల నివారణ మందు పంపిణి



**జలదంకి, ఆగస్టు27, ప్రభాతవార్తః** జలదంకి మండలం కేశవరం పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రంలో శనివారం పశువులకు, జీవాలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీచేశారు. సర్పంచ్ రావి ప్రసాద్ చేతుల మీదుగా స్తానిక ఎస్.టి కాలనీలో ఈద్రావకాన్ని వాటి యజమానులకు అందజేశారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం మూగజీవుల వైద్యంకై సంచారవాహనం ద్వారా అన్నిరకాల శికిత్సలు చేయిస్తుందన్నారు. ఇంతమంచి కార్యక్రమాని ప్రప్రదంగా రాష్ట్రంలో చేపట్టి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందరి ప్రశంశలందుకుంటున్నా రన్నారు ఈపదకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్.బి.కె యనిమల్ హజ్‌బెండరీ రమేష్, వై.సి.పి నేతలు శంకరయ్య, శ్రీరాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకచవితి వేడుకలకు అనుమతులు తీసుకోవాలి



**కొండాపురం, ఆగస్టు27, ప్రభాతవార్తః** కొండాపురం మండలంలో ఈఏడాది వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఎక్కడైనా వినాయక విగ్రహాలు పెట్టాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్.ఐ ఎస్.కె ఖాజావలి తెలిపారు. శనివారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ వినయక విగ్రహాలు పెట్టుకొనేవారు కమిటీగా ఏర్పడి ముందస్తుగా ఎలక్ట్రికల్ వారి అనుమతులు తీసుకొని విగ్రహాలు ఏర్పాటుచేసి స్తలం పబ్లిక్‌దా, ప్రవేటుదా ప్రవేటు స్తలం అయితే దాని యజమానుల వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు. మైకులు పెట్టాలన్నా పరిమిషన్ తీసుకోవాలన్నారు. కావున మండలంలో చవితి ఉత్సవాలకు విగ్రహాలు పెట్టేవారు ఈవిషయాలను గమనించి అనుమతులు పొందాలన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలుజరుగకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## లేఅవుట్ పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ



**కోవూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త :** కోవూరు మండలం నందలగుంట గిరిజన కాలనీ లేఅవుట్‌ను ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈ లేఅవుట్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా చేపట్టిన మంచి నీటి పనులను పరిశీలించారు. లబ్దిదారులు నిర్మాణాలను మరింత వేగవంతం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలా ప్రకాష్ , ఏఈ జగదీష్‌లు ఉన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం తగదు



**కోవూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం తగదని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ సచివాలయాన్ని శనివారం ఆయన ఈవోపీఆర్డీ కల్పనతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ ఉద్యోగులు సచివాలయానికి వచ్చే ప్రజలతో మమేకం కావాలన్నారు. ముఖ్యంగా స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## మేలు జాతి పశు సంపద ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో అంతరించి పోతున్న పశు సంపదను ఘననీయంగా పెంచేందుకు ప్రభుత్వం అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని డీఎల్‌డీఏ చైర్మన్ జి. విజయకుమార్ తెలిపారు. కోవూరులోని కాపు వీధి గుమ్మల దిబ్బ తదితర ప్రాంతాల్లో ముర్రా జాతి బర్రెలు, జెర్సీ ఆవులను డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా జిల్లాలో మేలుజాతి దూడలకు ఒక్కొక్క దానికి 20 వేల రూపాయలను డీఎల్‌డీఏ ద్వారా పాడి రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రదానంగా రైతులు కూడా డీఎల్‌డీఏ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా కృత్రిమ గర్భధారణపై పశు రైతుల్లో మరింత అవగాహన పెంచేలా ఎంపిక చ,ఏసిన ప్రాంతాల్లో శిబిరాలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. కృత్రిమ గర్భధారణపై పాడి రైతులు ముందుకు వచ్చి మేలు జాతి పశు సంపద ఉత్పత్తికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మాధవీలత, డాక్టర్ నరేష్, డీఎల్‌డీఏ డైరెక్టర్ మల్లికార్జున్‌రావు, తదితరులు ఉన్నారు.

## వినాయకచవితికి సింగిల్‌విండో అనుమతులు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త:** వినాయకచవితి పండుగ పురస్కరించుకొని నెల్లూరు నగరంలో విగ్రహాల ప్రతిష్ట..నిమజ్జన కార్యక్రమాలకై సింగిల్‌విండో పద్దతిన అనుమతులు మంజూరు చేయనున్నట్టు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు మునిసిపల్ కార్యాలయం నుండి ఈ మేరకు అనుమతులు పొందవచ్చన్న జేసీ నెల్లూరు ఆర్‌డిఓ, నెల్లూరుటౌన్ డిఎస్పీ, ట్రాన్స్‌కో డిఈ చేసిన సిఫార్సుల మేరకు నెల్లూరు నగర కమీషనర్ అనుమతులు మంజూరు చేస్తారన్నారు. సింగిల్‌విండోకి సమర్పించిన అర్జీలను తక్షణమే పరిశీలించి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్న జేసీ వివిధ కార్యాలయాలు సందర్శించకుండా ఒకేచోట అంటే నెల్లూరు నగర పాలకసంస్ద కార్యాలయంలోనే ఈ అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## గళం విప్పే హక్కు కూడాలేని పరిస్థితులు

**నెల్లూరు ఆగస్టు 27, ప్రభాతవార్త-వైద్యం :** ప్రజాస్వామ్య దేశం అయిఉండి కూడా ప్రజలు నిర్భయంగా తన హావభావాలను వ్యక్త పరిచే హక్కు కూడా లేకుండా జగన్ ప్రభుత్వ అరాచకాలు పరాకాష్టకు చేరాయని అందుకు నిదర్శనం బొబ్బూరి.వెంగళరావుని సీఐడి అధికారులు చిత్రహింసలకు గురి చేయడమేనని శనివారం తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి ఒ ప్రకటనలో మండిపడ్డారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే భక్షకులౌతుంటే సామాన్యులకు న్యాయం చేసేది ఎవరన్నారు. జగన్ మూడున్నరేళ్ళ పాలనలో వైసీపీ అరాచకాలకు ప్రధానంగా నెల్లూరు జిల్లావాసులే ఎక్కువగా బాధితులవుతున్నారన్నారు. కొందరు ప్రాణాలు, మరికొందరు ఆస్థులు, ఇంకొందరు పోలీసుల చేతిలో హింసలు అనుభవించారన్నారు. ప్రజల పక్షాన మాట్లాడే బొబ్బూరి.వెంగళరావుకు టీడీపీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి మేకపాటికే సాధ్యం

**వరకుంటపాడు, ఆగస్టు27, ప్రభాతవార్తః** ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత శాసనసభ్యులు మేకపాటి.చంద్రశేఖరరెడ్డికే దక్కుతుందని నియోజకవర్గ ప్రచారకార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం అమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల సంక్షేమంకోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని ఆయన బాటలోనే మేకపాటి చంద్రశేఖరరెడ్డి నడుస్తూ ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్దివైపు పరుగులె త్తిస్తున్నా రన్నారు. దేశానికి ఆదర్శవంతంగా పరిపాలన సాగిస్తున్న సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవ స్తను తీసుకువచ్చి సంక్షేమపదకాలను ప్రజల గడప వద్దనే అందిస్తు న్నారన్నారు. నియోజకవర్గంలో 87 శాతం పైగా సచివాలయ భవనాలను పూర్తిచేసి రాష్ట్రంలోనే ప్రదమస్తానంలో నిలిచిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్విగ్విజయంగా ప్రజలలోకి తీసుకెళుతూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ మేకపాటి చంద్రశేఖరరెడ్డి ప్రజా సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరిస్తున్నారన్నారు ఏగడప తొక్కినా ప్రజలు ఎం.ఎల్.ఎకి జేజేలు పలుకుతున్నారని ఆయన పని తీరునుప్రజలు కొనియాడుతున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను కలుపుకుపోయి రానున్న 2024 ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహనరెడ్డిని, శాసనసభ్యులుగా మేకపాటి.చంద్రశేఖరరెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించుకోవలసిన భాధ్యత మనందరిపై వుందని ఆమె అన్నారు.

## కోతలు సమయంలో వర్షాలు-హడలిపోతున్న రైతులు



**సంగం ఆగస్టు 27 ప్రభాతవార్త:** గత మూడు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాల పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరిపైరు కోతకు వచ్చే సమయంలో ఈ వర్షాలు తమకు నష్టం కలిస్తున్నాయని వాపోతున్నారు. వర్షం వల్ల ఒదులన్ని నేలకొరిగి పోయాయని సంగం, బుచ్చిరెడ్డిపాళెం మండలాల రైతులు వాపోతున్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధరల లేక ఒక పక్క బాదపడుతుంటే మరో పక్క ఈ వర్షాలు మరింత ఆందోళన కలిస్తున్నాయని వాపోతున్నారు. ప్రస్తుతం రైతులు ఇప్పుడిప్పుడే కోతలు కోస్తున్నారు. మరికొంత మంది రైతులు మరో నెల రోజులపైన కోతలు వస్తాయని చెబుతున్నారు. ఈ వర్షాల పట్ల అన్నదాతలు హడలిపోతున్నారు.

## పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు జయప్రదం చేద్దాం




**కావలి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలలో అభిమానులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కావలి పట్టణ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్ పిలుపునిచ్చారు. కావలి పట్టణం రైల్వే రోడ్డు జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబరు 2వ తేది సినీ హీరో, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకొని కావలి రెడ్‌క్రాస్ భవనంలో రక్తదాన శిబిరం, భారీ కేక్ కటింగ్ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మెగా అభిమానులందరూ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలన్నారు. పవన్‌కళ్యాణ్ అభిమానులందరూ జనసేన పార్టీని గెలిపించాలన్నారు. ఇతర పార్టీలలో వుంటూ తాము జనసేన నాయకులమని చెప్పుకోవడం సరైంది కాదన్నారు. అభిమానులు అన్ని పార్టీలలో వుంటారన్నారు. జనసేన నాయకులు అని చెప్పుకునే వారు మాత్రం జనసేన పార్టీలోనే కొనసాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు 1వ తేది జల్సా ప్రిమియర్ షో థియేటర్లలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. కావలి పట్టణంలోని జల్సా ప్రిమియర్ షో ప్రదర్శించే థియేటర్‌లో టికెట్ తీసుకొని ఫ్యాన్స్‌కు అందజేస్తామన్నారు. టికెట్ల విషయంలో చోటుచేసుకుంటున్న రాజకీయాలు తిప్పి కొడతామన్నారు. ఈ సమావేశంలో పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ నాయకులు రాము, అజయ్, మహేంద్ర, మణి, శ్రీనాధ్, వసంతకుమార్‌లు పాల్గొన్నారు.

## కరుణాకర్ మృతికి కారకుల్ని పట్టుకోకుండా విచారణ ఏమిటి !




**కావలి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** ముసునూరులో దళిత యువకుడు కరుణాకర్ మృతికి కారకులైన వారిని నేటికీ అరెస్ట్ చేయకుండా మెజిస్ట్రీరియల్ విచారణ జరపడం కేసును తప్పుదోవ పట్టించడమేనని మాలమహానాడు నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం మాలమహానాడు నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాలమహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజీ, జైభీమ్ పీపుల్స్ జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు, రాష్ట్ర దళిత నేత పాలేటి కోటేశ్వరరావు, ఆలిండియా ఎస్సీ,ఎస్టీ రైట్స్ జిల్లా అధ్యక్షులు జూగుంట ప్రసాద్‌బాబు, దళిత సేన జిల్లా అధ్యక్షులు మన్నెపల్లి సత్యానందం, మాలమహానాడు జిల్లా నాయకులు ఆలూరి రామకృష్ణ, సింహాద్రి, బాలకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు. ముసునూరులో దళిత కులానికి చెందిన మాల యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయకపోతే చలో కావలి పిలుపునిస్తామని హెచ్చరికలు చేశారు. ఎలాంటి కేసులలో ఆర్డీవో విచారణ చేయాలో అన్న అవగాహన అధికారులకు వుందో లేదో తెలియడం లేదన్నారు. మెజిస్ట్రీరియల్ విచారణ అనేది అనుమానస్పద మృతి కేసుల్లో, ఇళ్లు, అడ్రస్సు లేని శవాల విషయంలో, లాకప్ డెత్ కేసులలో, ఎన్‌కౌంటర్లలో చనిపోయిన వారి సంఘటనలలో చేస్తారన్నారు. కరుణాకర్ ఆత్మహత్య చేసుకుంటూ రాసిన సూసైడ్ నోట్‌లో వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలు కారణమని తెలియపర్చారన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద ఈ కేసు రిజిస్ట్రర్ అయిందన్నారు. మృతికి కారకుల్ని అరెస్ట్ చేయకుండా విచారణ చేస్తున్నారంటే కేసును నీరుగార్చేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇది ముఖ్యమంత్రి దగ్గర నుంచి ఆదేశాలు వచ్చినట్లుగా భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రెడ్డి, ఇక్కడ ఎమ్మెల్యే రెడ్డి, వేధించిన వాళ్లు రెడ్లు బలమైన సామాజిక వర్గం చేత వేధించబడ్డ దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్యకు కారకులయ్యారన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్డీవో, కలెక్టర్ విచారణకు స్వస్తి చెప్పి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను అరెస్ట్ చేస్తున్నామని డిమాండ్ చేస్తున్నామన్నారు. కావలి ఆర్డీవోని ఈ రోజు కలిసి వినతి పత్రం అందజేశామన్నారు. కరుణాకర్ సాగు చేసే చేపల చెరువు చుట్టూ రియల్ ఎస్టేట్ దందాలు జరుగుతున్నాయన్నారు. చుట్టూ వ్యవసాయ భూములు లేవన్నారు. కొంతమంది డ్రామా యాక్టర్ల చేత మాట్లాడించారన్నారు. దళితుల విషయంలో అబద్దపు సాక్షాలు చెబితే అట్రాసిటి కేసులో ముద్దాయిలుగా పరిగణించబడతారన్నారు. జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిల మీద పిడి యాక్ట్ పెట్టి నగర బహిష్కరణ చేయాలన్నారు. కేసు విచారణ పూర్తయ్యేంతవరకు బెయిల్ రాకుండా పోలీసులు, ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దీనివెనుక వున్న కొంతమంది దళారులు, దళిత సంఘాల్ని, పైరవీదారుల్ని ఒక షాడో నడుపుతున్నాడన్నారు. ఆయన పిచ్చిపిచ్చి పనులు మానుకోవాలని హెచ్చరికలు చేశారు. మొత్తం యంత్రాంగాన్ని నడుపుతున్న ఈ షాడో ఎమ్మెల్యే మనిషిగా చేస్తున్న పిచ్చిపిచ్చి చేష్టలు మానుకోకపోతే రానున్న రోజుల్లో అడ్రస్సు గల్లంతు అవుతుందని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు.

## మాలకొండ ఆదాయం రూ.8.49లక్షలు

**వలేటివారిపాలెం ఆగస్టు 27, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.8,49,976ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.8,850లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.22, 560లు, వివాహాల నిర్వహణ వలన రూ.2,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.37,975 లు,వాహనపూజల వలన రూ.1,980లు, ప్రత్యేకదర్శనం రూ.1,80,500లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.650లు,రూముల అద్దెలు రూ.21,330లు,కవర్లు అమ్మకం వలన రూ.5,100 లు,అన్నదానం నిమిత్తం రూ.3,85,426లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,62,005లు విరాళాలు 21,600లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమమే వై.సి.పి లక్ష్యం




**ముత్తుకూరు, ఆగస్టు27,ప్రభాతవార్త:** అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని వ్యవసాయశాఖామంత్రి కాకాణిగోవర్ధనరెడ్డి పేర్కొన్నారు.శనివారం ముత్తుకూరు మండలంలోని మళ్ళూరు గ్రా మ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్ళి వారి వరి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని ఆదికారులను ఆదేశించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ప్రతినిదులు ఎల్లప్పుడు గ్రామాలలో అందుబాటులో వుండి వారి సమస్యలను తెలుసుకొని అదికారుల దృష్టికితీసుకొని వెళ్ళి పరిష్కరించేలాగా చొరవచూపాలని అన్నారు.సి.ఎం జగన్‌మో హన్‌రెడ్డి ఎం.ఎల్.ఎ గ్రాంటుకింద సంవత్సరానికి 2కోట్లు రూపాయల నిదులు అలాగే సచివాలయాల నిర్మాణానికి 20లక్షలు కేటాయించడం జరిగిందన్నారు.ప్రతిపక్షం అభివృద్ధిని చూచి ఓర్వలేక చౌకబారు విమర్శలు చేయడం విడ్డూరంగా వుందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకుఅండగా వుంటానని బరోసా నిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ఉపాద్యక్షుడు పోలిరెడ్డి.చిన్నపరెడ్డి,నెల్లూరు.శివప్రసాద్,స్తానిక సర్పంచ్ దువ్వూరు విజయకుమార్‌రెడ్డి,వై.సి.పి నాయకులు మాచిరెడ్డి.శేఖర రెడ్డి,సర్పంచ్‌లు ఆలపాక.శీన ్యయ్య, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మతల్లి దేవాలయ పనులు ప్రారంభించి నేటికి ఏడాది పూర్తి



**కందుకూరు టౌన్,ఆగస్టు27,ప్రభాతవార్త** పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పనులు ప్రారంభించి నేటికి ఏడాది అయిన పూర్తి అయ్యింది.నేటికి ఆలయ నిర్మాణ పనులు అత్యంత వైభవోపేతంగా పూర్తిస్థాయి శిల్ప కళలతో అద్భుత రీతిలో కొనసాగుతుంది.వచ్చే సంవత్సరం మార్చి నెలలో ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించాలని భక్తులు అభీష్ఠం.భక్తుల మనోభావాలకు అనుగుణంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న అద్భుత దేవాలయాలకు తలమానికంగా నిర్మాణ పనులు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి గారి స్వీయ పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి.అలివేటి మండపం,ఏడు అంతస్థుల రాజగోపురం,అమ్మవారి వైభవానికి ప్రతీకగా నిలవబోతున్నాయి.అతి త్వరలో రాజగోపురం నిర్మాణ పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఆలయ నిర్మాణంలో భక్తులు సహకారం అనంతం.అమ్మవారి పాదాల చెంత ఏర్పాటు చేసిన బంగారు యంత్రానికి భక్తులు తమ సహకారాన్ని అందిస్తున్నారు.ఆలయ నిర్మాణ పనులలో అద్భుత శిల్పకళాశాలు ఆచార్యుల సలహాలు కూడా తీసుకోవడం జరుగుతుంది.అద్భుతమైన రాతి స్థంబాలు,సింహం,గజ రూపాలతో కూడిన యాళి స్థంబాలు ఆలయ నిర్మాణంలో ఏర్పాటు చేస్తున్నారు.ఏడాది కాలంలో అద్భుతమైన ఆలయ నిర్మాణాన్ని తీర్చి దిద్ధడంలో కృషి చేస్తున్న తమిళనాడుకు చెందిన ఆలయ శిల్పుల పనితీరు అమోఘం.ఆలయ నిర్మాణ కాంట్రాక్టర్ శ్రీనివాస్,ఉమా మహేశ్వరరావు,నాగేశ్వరరావు,ప్రధాన శిల్పి మూర్తి,రెడ్డి కుమార్‌లు ప్రాధాన భూమిక పోషిస్తున్నారు.కాగా శనివారం అమ్మవారి బంగారు యంత్రానికి పలువురు దాతలు ముందుకు వచ్చి అందిస్తున్నారు.కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు సుధారాణిల ప్రధమ పుత్రిక నాగహర్షిత పుట్టినరోజు సందర్భంగా 5,116లు అందజేశారు.అలాగే ఆ కుటుంబసభ్యులు మరో 5,116లను దత్తకారుణ్య ట్రస్ట్‌కు కూడా అందజేయడం జరిగింది.

## విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి



**కోవూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించదలచిన వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకుని తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత స్థలాల్లో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవారు ఆ స్థల యజమానికి సంబంధించిన అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. అదేవిధంగా విద్యుత్ కనెక్షన్ నిమత్తం విద్యుత్ సంస్థ నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. సౌండ్ మైక్‌లుఏర్పాటు చేసుకోవడానికి తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకో వాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయాలు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణకు తావు లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలు విజయవంతంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కమిటీ వారు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పోలీస్ శాఖ అనుమతి తీసుకున్న తర్వాతనే ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా విగ్రహాలను ఏ రోజు నిమజ్జనం చేస్తారు, ఏ రూట్లో పోతారో అనే విషయాలను కూడా పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వరరావు ఉన్నారు.

## వైభవంగా రుద్రాభిషేక పూజలు



**కోవూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరిసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.ఈ ఉత్సవాలను పురస్క రించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రాఘవాచార్యులు, శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రభాతసేవ, రుద్రాభిషేకం, సహస్ర నామార్చన కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరుకు చెందిన వేణుంబాక రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దండి సురేష్, దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మంత్రికాకాణిచే ఐటిఐ నూతన భవన ప్రారభోత్సవం

**పొదలకూరు ఆగష్టు 27 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పొదలకూరు పట్టణంలో ఆదివారం పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేస్తున్నట్లు వైసిపి అధికార ప్రతినిధి తెలిపారు.ఇందులో భాగంగా పొదలకూరు నుండి కలువాయి రోడ్డు మార్గంలో చిట్టేపల్లి వద్ద ఐటిఐ నూతన కళాశాల భవనాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభిస్తారని కళాశాల ప్రిన్సిపల్ బి మురళీకృష్ణా తెలిపారు.

## మంత్రులచే దివ్యాంగులకు పరికరాల అందజేత



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త** రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సహాయసంస్థ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 29 మంది దివ్యాంగులకు శనివారం జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి అంబటి రాంబాబు-వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిలు రూ.5.14 లక్షల విలువైన ఉపకరణాలను అందజేశారు. ఇందులో భాగంగా ట్రైసైకిళ్ళు, వినికిడి యంత్రాలు, టచ్‌ఫోన్లు, లాప్‌ట్యాప్‌లు, డైసీ ప్లేయర్లను అందజేయడం గమనార్హం. జిల్లాపరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ మంత్రిని కలిసిన డిప్యూటీ మేయర్



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త** జిల్లా పర్యటన నిమిత్తం వచ్చిన ఇన్‌చార్జ్ మంత్రి-రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబును నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ పలువురు కార్పొరేటర్లు..తన మద్దతుదారులతో కలిశారు. ఆర్‌ఎండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఆయన కార్పొరేటర్లయిన రాజశేఖర్, ఇంతియాజ్, గోగుల నాగరాజు, దార్ల వెంకటేశ్వర్లు, హాజీ తదితరులతో మంత్రిని కలిసి బొకే అందజేయడంతోపాటు దుశ్శాలువాతో సత్కరించారు.

## కోవిడ్ మృతుల పిల్లలకు చెక్కుల పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త** కోవిడ్ కారణంగా తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలకు 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించిన అమ్మఒడి నిదులను జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి అంబటి రాంబాబు-వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిలు శనివారం జిల్లాపరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, డిఇఓ రమేష్, సమగ్రశిక్ష ఏపిడి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో మూత్రపిండ వ్యాధుల వైద్యశిబిరం




**నెల్లూరురూరల్, ఆగష్టు27 ప్రభాతవార్త** నారాయణ వైద్యకళాశాలలో మూత్రపిండ వ్యాధులకు ఆధునిక వైద్యసేవలున్నాయని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాదరెడ్డి తెలిపారు. శనివారం ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, యూరాలజి విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబరునెల 6వతేదీవరకూ ఉచిత వైద్యశిబిరం ఉంటుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతర్జాతీయ వైద్యప్రమాణాలతో చిన్నపిల్లల విభాగాన్ని దక్షణ భారతదేశంలో పూర్తిస్థాయిలో నెలకొల్పిన ఘనత నారాయణ వైద్య కళాశాలకే దక్కుతోందన్నారు. యూరాలజిస్టులు డాక్టర్‌శ్రీధర్, డాక్టర్‌లక్ష్మీరమేష్ మాట్లాడుతూ, ముందస్తు పరీక్షలు చేయించుకుని మూత్రపిండ వ్యాధులను నివారించవచ్చన్నారు. మూత్రపిండం, నాళం, మూత్రాశయంలోరాళ్ళు, మూత్రంలో మంట, తెలియని మూత్ర విసర్జన తదితర వ్యాధులు ప్రస్తుత సీజన్‌లో ఎక్కువగా ఉన్నందున ఈప్యాకేజీని యాజమాన్యం అందిస్తోందన్నారు. మూత్రాశయకాన్సర్, వాంతులతో పక్కటెముకలనొప్పి, మొఖంకాళ్ళవాపులు తదితర వ్యాధులకు ప్రత్యేక చికిత్సలున్నాయన్నారు. ఎజియం భాస్కరరెడ్డి మాట్లాడుతూ, సంప్రదింపులతోపాటూ అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే, సీరమ్ క్రియాటిన్, మూత్రధార, హెచ్‌బి, టిసి, డిసి తదితర ప్రోస్టేట్ గ్రంధి సమస్యలకు సంబంధించి సుమారు రూ.2వేల విలువైన పరీక్షలను ఉచితంగా చేయడంతో పాటూ 50శాతం రాయితీతో సి.టి స్కాన్ అందజేస్తున్నామన్నారు. సంప్రదింపుల కోసం 9640100555, 7331170063 నంబర్లలో నమోదు చేసుకోవచ్చని సూచించారు. వైద్యశిబిర బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

## జగనన్న శాశ్వీత భూహక్కు భూరక్ష పథకం



**బుచ్చి ఆగష్టు 27 ప్రభాతవార్త** జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం కింద పంచేడుగ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను జిల్లా అసిస్టెంట్ డైరక్టర్ హనుమాన్ ప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈకార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు.రీసర్వే చేయించుకున్నందువల్ల భవిష్యత్తులు వివాదాలు తలెత్తకుండా హక్కు పత్రాలు వస్తాయని ఆయన వివరించారు.రైతులందరు ఈకార్యక్రమంలో సహకరించాలని ఆయన కోరారు.ఈకార క్రమంలో మండల సర్వేయర్ రమేష్,విఆర్ఒ రామకృష్ణారెడ్డి,సచివాలయసిబ్బంది,రైతులు పాల్గోన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాభివృద్దే నారాయణ లక్షం



**నెల్లూరు ఆగస్టు 26 ప్రభాతవార్త-విద్య** విదా ్యర్థుల సాకేంతిక నైపుణా ్యభివృద్దే తమ లక్ష్మమని నారాయణా విదా ్యసంస్థల డైరెక్టర్ పొంగూరు శరణి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక హరనాధపురంనందుగల నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఇకిడ్జ్ పేరెంట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు ఆమె ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంబించిన ఆమె నారాయణ పాఠశాలలో చదువుతున్న నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి విద్యార్థుల తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలో విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యతను పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరిగిందన్నారు. నారాయణ విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు ఎలాంటి ఒత్తిడి లేని విద్యనందిస్తున్నామన్నారు. పిడియాట్రిస్టులు, న్యూట్రీషన్‌లు తదితర నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలోవిద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తున్నామని తెలిపారు. తద్వారా పిల్లల్లో నైపుణ్యత పెరగడంతోపాటు భవిషత్‌లో మంచి ఫలితాలను అందిపుచ్చుకొవచ్చని చెప్పారు. ఇ-కిడ్జ్‌లో పిల్లలకు సాంకేతిక నైపుణ్యతకు అనుగుణంగా భోదనాపద్దతులను అమలుపరుస్తున్నామన్నారు. తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాదులు వేసేందుకు యిలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని తెలిపారు. నారాయణ పాఠశాలల ఏజిఎం రవివర్మ మాట్లాడుతూ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యతకు ప్రత్యేక కర్కిలమ్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం చిన్నపిల్లల వైద్యనిపుణులు డా. పద్మజ, పిడియాట్రిషియన్ డా. ప్రతిమలు వైద్యసంబందిత అంశాలపై విద్యార్థుల తల్లిద ండ్రులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. నారాయణ గోమతి సిబిఎస్‌సి పాఠశాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనం, మార్చ్‌ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## రెడ్‌క్రాస్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం




**నెల్లూరు ఆగస్టు 27, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటిలో ఉన్న ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్లో ఇండియన్ రెడ్‌క్రాస్, ఎల్‌వి.ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ (హైదరాబాదు) సహకారంతో దాదాపు 100 మంది బాలబాలికలకు ఉచిత కంటి పరీక్షలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌వి.ప్రసాద్ ఇన్స్‌ట్యూట్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ పి.అనిల్‌బాబు మాట్లాడుతూ కంటి చూపు మెరుగుపడేందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లుని వివరించారు. ప్రధానంగా ఆకు కూరలు, పండ్లు, కోడిగుడ్లు, సముద్రపు చేపలు లాంటి పదార్ధాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కంటి చూపు బాగుంటుందన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత 3 ఏళ్ళుగా రెడ్‌క్రాస్ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని నిరుపేదలకు, వృద్ధులకు సహాయం చేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా మానసిక దివ్యాంగుల స్పాస్టిక్స్ పిల్లలకు ఈ రోజు ఉచితంగా కంటి పరీక్షలు చేయడం జరిగిందని వివరించారు. గత 4 రోజలు నుంచి జిల్లాలో ఉన్నటువంటి వివిధ అనాధ ఆశ్రమ పిల్లలకు, దివ్యాంగులకు ఎల్‌వి.ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ సహకారంతో ఉచితంగా క్యాంపులు నిర్వహించి వారికి కంటి అద్దాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. బివినగర్‌లో 74 మంది, కొండాయపాళెం గేటు సమీపాన ఉన్న వియాని హోమ్‌లో 48మంది, చిల్డ్రన్స్ పోలీసు హోమ్‌లో 50 మంది, చైల్డ్ ఆర్ఫాన్‌లో 170 మంది, జనహిత ఫౌండేషన్‌లో 55 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి చేసి అద్దాలు అందచేయడం జరిగిందని ఆయన తెలిపారు. తదుపరి శ్రీవిశ్వమైత్రి పుట్టినరోజును పురస్కరించుకుని నెల్లూరు లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రియదర్శిని ప్రెసిడెంట్ సువర్ణ, అఖిల అనమాల, సుజాత, అర్పిత రెడ్‌క్రాస్ చైర్మన్ చేతులమీదుగా స్పాస్టిక్స్ సెంటర్ విరాళం అందచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు డి.రాజేంద్రప్రసాద్, సురేష్, మస్తానయ్య, చంద్రశేఖర్, గురునాథం, మాధురి జీవి.రవికుమార్, మునీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## యడ్లవల్లి గోపాల్ నేత్రదానం



**నెల్లూరు ఆగస్టు 27, ప్రభాతవార్త-వైద్యం** స్థానిక సంతపేటకు చెందిన యడ్లవల్లి.గోపాల్ (81) నగరంలోని జయభారత్ ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని కుటుంబసభ్యుల సహకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రభుత్వ పెద్దాసుపత్రి నేత్రదాన మోటివేటర్ బాలాజీ, ఎల్‌వి.ప్రసాద్ ఐ ఆసుపత్రి టెక్నీషియన్ లాలేష్‌లు యడ్లవల్లి.గోపాల్ నేత్రాలను (కార్డియాలను) సేకరించారు. అనంతరం కుటుంబ స భ్యులకు సర్టిఫికేట్ అందచేశారు. ఈ సందర్భంగా నేత్రదాన మోటివేటర్ బాలాజీ మాట్లాడుతూ ఒక్కరి నేత్ర దానం ఇద్దరి అంధులకు చూపును ప్రసాదింవచే వరం అన్నారు. మరణించి కూడా నేత్రాలు దానం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు ప్రసరించే పుణ్యకార్యంలో ప్రతి ఒక్కరూ భాగ ్స్వాములు అవుతూ నేత్రదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేత్రదాన మోటివేటర్లు మధుసూ ద నరావు, సునీల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా కోటి సాయినామ అన్నదాన మహాయజ్ఞం



**నెల్లూరు ఆగస్టు 26 ప్రభాతవార్త-హరనాధపురం** నగరంలోని స్థానిక బాలాజీనగర్ సాయిదర్బార్ (అద్దాల సాయిబాబా) మందిరంలో శ్రీసాయిమాతా నిత్య అన్నప్రసాదాలయం ద్వారకామాయి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మూడురోజులపాటు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను అందుకున్నారు. ఇందులో భాగంగా మూడవరోజయిన శనివారం కోటి సాయినామ అన్నదాన మహాయజ్ఞం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం బాబాకు ప్రత్యేక పూజల అనంతరం హైదరాబాదుకు చెందిన జ్ఞానసాయి పాదుకా పీఠం వ్యవస్థాపకులు సాయితత్వ ప్రచారకులు, సాయి ఉపాసకులు బ్రహ్మశ్రీ రామరాజు ప్రసాద్‌స్వామి విచ్చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సాయి దివ్యజ్యోతిని వెలిగించి బాబాకు మంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులకు కోటి సాయినామ అన్నదాన మహాయజ్ఞం విశిష్టతను ప్రవచించారు. మహాయజ్ఞం వల్ల కలిగే సత్ఫలితాలను ఆయన భక్తులకు వివరించారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సాయి భక్తులు పాల్గొన్నారు. సాయిదర్బార్ నిర్వాహకులు మధుసాయి, గౌరవ సలహాదారులు పోబోలు రామసుబ్బయ్య, ఆలయ కమిటి సభ్యులు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు.

## 30న ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో జాబ్‌మేళా

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 27 ప్రభాతవార్త** నెల్లూరు అయ్యప్పగుడి సమీపంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 30న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పనాధికారి అందెల సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బి న్యూ మొబైల్స్, బాలాజీ ఏజెన్సీస్, ఆదిత్యా బిర్లా లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ ప్రతినిధులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని అర్హత కలిగిన యువతకు తమ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. మేనేజర్లు, క్యాషియర్లు, ఎగ్జిక్యూటివ్స్, బ్రాండ్ ప్రమోటర్స్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ పోస్టులకు యువతను ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్న సురేష్‌కుమార్ 18 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్హతలు కలిగిన వారు ఈ జాబ్‌మేళాకు హాజరయ్యేందుకు అర్హులన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఎన్‌సీఎస్ పోర్టల్‌లో రిజిస్టర్ అయ్యేందుకు తమ వెంట ఆధార్ కార్డు తెచ్చుకోవాలని జిల్లా ఉపాధికల్పనాధికారి ఆ ప్రకటనలో సూచించారు.